15 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 108 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ. అక్టోబర్ 3 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే "అలయ్ బలయ్" కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన దత్తాత్రేయ .

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:



## నేను శివ భక్తుడిని విమర్శల విషాన్ని దిగమింగుతా

- ప్రధాని మోదీ

**అస్సాం వెలుతురు సెప్టెంబర్ 14:** తనపై వచ్చే విమర్శలపై ప్రధాని మోదీ అస్సాం పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'నాపై విమర్శలకు కాంగ్రెస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. నేను శివ భక్తుడిని విమర్శల

## ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం

- నిర్మలా సీతారామన్

**రూ. 22.08 లక్షల కోట్లకు చేరిన జీఎస్టీ వసూళ్లు**

**రాష్ట్ర మంత్రుల భాగస్వామ్యంతోనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

### స్వయంగా రంగంలోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి



- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి
- పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి
- నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి.
- కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది.
- అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది
- పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది
- మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటా
- జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి.
- సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, పార్టీ గెలుపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో నేడు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేర్చాలని, బూత్ స్థాయి నుంచి పటిష్టంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. "నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే భరోసాను ప్రజలకు కల్పించాలి. అభ్యర్థి ఎవరనేది ఆల్ ఇండియా కాంగ్రెస్

## ఇంజనీర్స్ డే

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**



తమ మేధో శక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజినీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లరందరికీ ముఖ్యమంత్రి ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినమైన సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సిఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాదు నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు, ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర,ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమ వంతు పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం సర్దార్ పటేల్ దేశానికి ఇచ్చిన కానుక

- హైదరాబాద్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ విమోచన దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్'ను ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ
- హైదరాబాద్ విమోచన దినోత్సవ సందర్భంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది- శ్రీ కిషన్ రెడ్డి





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ""పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం సర్దార్ పటేల్ దేశానికి ఇచ్చిన కానుక" అని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీకి గల చారిత్రక ప్రాముఖ్యతను వివరిస్తూ... హైదరాబాద్ విముక్తి కోసం

## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?..

- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్
- ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి
- ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
- ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్
- అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200



(మొదటి పేజీ తరువాయి..)

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

కమిటీ (ఏఐసీసీ) నిర్ణయిస్తుంది. కానీ, అభ్యర్థి ఎవరైనా పార్టీని గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కూడా ఆయన సూచించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా సమీక్ష నిర్వహించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

## నేను శివ భక్తుడిని విమర్శల విషాన్ని దిగమింగుతా

విషాన్ని దిగమింగుతా అస్సాం పుత్రుడు, భారతరత్న అవార్డు గ్రహీత భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించింది. 1962లో చైనా చొరబాటు సమయంలో నెహ్రూ ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసింది. వాటిని అస్సాం ప్రజలు ఇప్పటికీ అనుభవిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు.

### ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు...

## ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గందరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పనిచేస్తున్నామని ఆమె అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభం నుంచి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు భాగస్వాములుగా ఉన్నారని, అన్ని నిర్ణయాలు సమష్టిగానే తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.

### పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం

## సర్దార్ పటేల్ దేశానికి ఇచ్చిన కానుక



ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు. "హైదరాబాద్ రాష్ట్రం భారతదేశ ఆత్మలో విలీనమైన రోజు అది. రజాకార్ల నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ హైదరాబాద్ ప్రజలు దృఢంగా నిలిచారు. వారు పోరాటం చేశారు.. బాధలుపడ్డారు... చివరికి విజయం సాధించారు. వారి జ్ఞాపకాలను గౌరవించడం.. వారి కథను భవిష్యత్ తరాలకు అందించడం మన పవిత్ర కర్తవ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ విముక్తి ఉద్యమంలో భాగమైన చారిత్రక సంఘటనలు, పోరాట యోధుల వ్యక్తిత్వాలను వర్ణిస్తూ సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన రాష్ట్రంలోని పౌరులందరికీ చేరాలని శ్రీ జిష్ణు దేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ రూపొందించిన "లిబరేషన్ ఆఫ్ హైదరాబాద్ సంస్థాన్" వర్చువల్ ఎగ్జిబిషన్‌నూ గవర్నర్ ప్రారంభించారు. సాలార్ జంగ్ మ్యూజియం సహకారంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం (ఎన్‌సీఎస్ఎమ్) అభివృద్ధి చేసిన ఈ గ్యాలరీ నిజాం పాలనను, నాటి సామాజిక-ఆర్థిక పరిస్థితులు, ఉప్పొంగిన జాతీయవాదం, హైదరాబాద్ సంక్షోభం, ఆపరేషన్ పోలో, ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనమైన చరిత్రనంతా వివరంగా ప్రదర్శించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ.. హైదరాబాద్ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన నిర్ణయాత్మక పాత్రను గుర్తు చేసుకున్నారు. "హైదరాబాద్‌ను పాకిస్తాన్‌లో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ భారత్‌లో విలీనం అయ్యేలా చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి, ప్రతియేటా విమోచన దినోత్సవాన్ని నిర్వహించడానికి కట్టుబడి ఉంది" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రన్ రావు, పీఐబీ-సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సమర్ నందా, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన దాదాపు 50 ప్యానెళ్లతో కూడిన నాలుగు రోజుల ప్రదర్శన ఈ నెల 14 నుంచి 17 వరకు నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రజల సందర్శన కోసం తెరిచి ఉంటుంది.

## పద్మావతికాలనీ ఫేస్-2 నూతన కార్యవర్గం ఎన్నిక..

**మేడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 14:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీ ఫేస్ 2 నూతన కార్యవర్గం ఆదివారం ఉదయం కాలనీ సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు బెజడి బ్రహ్మం,అధ్యక్షులు బద్ధం మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యక్షులు బుర్ర అమర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కృష్టిపాటి సబ్రహ్మణ్యం,కోశాధికారి జి.విజయ్ సింగ్,సంయుక్త కార్యదర్శి ఇంద్రగంటి వెంకటాచారి,చౌద వెంకటేశ్వర్లు,లీగల్ అడ్వైసర్ పెరుమాళ్ స్వామి,అడ్వైసర్ సుబ్బా రావు,కార్యవర్గ సభ్యులుగా కాస రాజు,నైనాకంటి లక్ష్మారెడ్డి.కమిటీ సభ్యుల ఎన్నిక కార్యక్రములో పాల్గొన్న కాలనీ వాసులకు,నూతన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా బెజడి బ్రహ్మం శుభాకాంక్షలు తెలిపారు.



## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?..



రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. "అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. "మేం అధికారంలోకి వచ్చిన రోజున ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆరుగురు కార్మికులను సజీవ సమాధి చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాం. కాంగ్రెస్ నాశనం చేసిన ప్రతిదానికీ సమాధానాలు రాబడతాం" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పులోని కొంత భాగం కూలిపోవడంతో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగినప్పుడు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) సహాయంతో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన 14 కిలోమీటర్ల లోపల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాలింపు చర్యల అనంతరం పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్ ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మార్చి 9న, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని మార్చి 25న వెలికితీశారు. కాగా, శ్రీనివాస్ (ఉత్తర ప్రదేశ్), సన్నీ సింగ్ (జమ్మూ కాశ్మీర్) సహా జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జెగ్తా జెస్, సంతోష్ సాహు, అనూజ్ సాహు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు.

## ఎకగ్రీవంగా జహీరాబాద్ మండల ప్రభుత్వ విశ్రాంత ఉధ్యోగుల సంఘం ఎన్నికలు

**- అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డం జనార్ధన్...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్ నందు ఆదివారం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండల శాఖ ఎన్నికలు ఎకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా గడ్డం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్, కోశాధికారి బెండి చంద్రశేఖర్, అసోసియేట్ ప్రసిడెంట్ కౌలస్ ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎం. డి. ఆజీం, విజయ లక్ష్మీ, జాయింట్ సెక్రటరి నర్సిములు, అర్గనైజింగ్ సెక్రటరి కౌలస్ రాజేశేఖర్, పబ్లిసిటీ సెక్రటరి మహబూబ్ ఘోరీ, కార్య వర్గ సభ్యులుగా జి. చంద్రశేఖర్, యాకుబ్ అలి, సైఫోద్దిన్ గౌరీ, ఎ. బాగారెడ్డి, జి. రాందాస్, వి. నర్సిములు జిల్లా కౌన్సిలిర్ గా రమేష్ బాబు, పి. దుర్గయ్య, మల్లేష్ం లు ఎంపియ్యారు. ఎన్నికల అధికారిగా విజయ రావు, అబ్జర్వర్ జగదీశ్వర్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సెక్రటరి జనరల్ సి. చంద్రశేఖర్ మాట్లాడుతు త్వరలో మనకు రావల్సిన డి.ఎ, పిఆర్సి, హేల్త్ కార్డులు ఇప్పించడానికి ప్రభుత్వానికి ప్రాతి నిధ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమలో విశ్రాంత ఉధ్యోగులు పాల్గొన్నారు.



## ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి పరిశీలించిన అధికారులు దేవాలయ కమిటీ సభ్యులు

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఏర్పాట్ల పనులు ప్రారంభిస్తాం**

**- మంచాల వ్యవసాయ సహకార సఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి**





**మంచాల వెలుతురు సెప్టెంబర్ 14:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నవంబర్ నెల కార్తీక్ పౌర్ణమి 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న జాతర సందర్భంగా బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్ల పరిసరాలను పరిశీలించి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మంచాల తహసీల్దార్ వెంకటప్రసాద్ రావు మంచాల ఎంపీడీవో బాలశంకర్ మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు ఎక్కడ ఏలాంటి వసతులు అవసరమో అడిగి తెలుసుకున్నారుభక్తులకు ప్రసాదంకౌంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలాన్ని పరిశీలించారు ఈసందర్భంగా వ్యవసాయ సహకార బ్యాంకు చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో బుగ్గలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద భక్తుల వసతులకు ఏర్పాటు చేసేపనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానిస్తాం అన్నారు బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతరకు లక్షలాదిమంది భక్తులు దర్శనం చేసుకోవడానికి వస్తారు అన్నారు మరో దక్షిణకాశీగా పేరు ఉన్న బుగ్గ రామలింగేశ్వరస్వామినిదర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు నమ్మకంతో వస్తారు అన్నారు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు చెప్పారు ఈసందర్భంగా ఎంపీడీవో బాలశంకర్, అధికారి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తాం అని అన్నారు ఈకార్యక్రమంలో మంచాల మండలం ఈఓఆర్డి ఉమారాణి బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు వెదిరె రమణరెడ్డి అనంగాళ్లయాదయ్య దాసరమో రమేష్ ఎన్నుధుల సురేష్, మానిపాటి వెంకటేష్ గ్రామ పంచాయతీ కరోబార్, సాతిరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 17న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్బంగా సేవ కార్యక్రమాలు చేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 14:**

మంచాల మండలం కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బిజెపి మంచాల మండలం అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సేవాపక్షం - 2025 మంచాల మండలం కార్యశాల జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి హాజరుఅయి ఈసందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్17 నుండి అక్టోబర్2 వరకు చేయాల్సిన సేవా కార్యక్రమాలు 75యూనిట్లకు తగ్గకుండా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి ఆత్మనిర్భర భారత్ వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖనం మరియు శక్తికేంద్రంమండల కేంద్రాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి అదేవిదంగా బూతు మండల స్థాయిలో మొక్కలు నాటడం మహాత్మాగాంధీజీకి నివాళు లు లాల్ బహుదూర్ శాస్త్రిచిత్రపటలకు పుష్పాంజలి జిల్లాస్థాయిలో దివ్యాంగులకు సన్మానం దిన్ దయాల్ కి నివాళులు అర్పించి, మేధావులతో సమావేశం దివ్యాంగులకు సన్మానం ఉపకార వేతనాలు పంపిణీ ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకటరెడ్డి జిల్లానాయకులు మారగొని శ్రీశైలంపాండాల జంగయ్య చీవిరాలపాండు మండల ప్రధాన కార్యదర్శి కారింగ్ రాజుగౌడ్ సొసైటి డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి మెండు వెంకటరెడ్డి మండల ఉపఅధ్యక్షులు యాట రమేష్, మండల కోశాధికారి గంట నర్సింహ్మారెడ్డి ఆలూరి శేఖర్ రెడ్డి పెద్దిరెడ్డి యాదగిరిరెడ్డి నిట్టుపాం డు ఐలయ్య సురేష్ వినోద్ పూర్ణచంద్ రవీందర్ జగదీష్ బాల్ రాజు బూత్ గ్రామ మండల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయం

**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణనగర్ A, B,C బ్లాక్స్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గిరిధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలుపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా షాహిన్ నగర్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన శిభిరంలో రక్తదానం చేసిన యువకులకు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ర్యాలీ లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో షేక్ అబ్బాస్, షేక్ అయూబ్, షేక్ అలీ, షేక్ ముభీన్, షేక్ అబేద్, షఫీ పటేల్, మొహ్మద్ బాబా పటేల్, జాఫర్, ఎం డి. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి

**- ఏబీవీపీ బోడ.లక్ష్మణ్ మెదక్ వ విభాగ్ సంఘటన మంత్రి...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 15:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మెదక్ విభాగ్ అభ్యాస వర్గ జహీరాబాద్ పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భావాన్ని పెంపొందించాలని విద్యార్థులు అందరూ దేశభక్తులుగా ఉండాలని పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరిగిన కార్యక్రమం లో అనేక విషయాల పైన ఉపన్యాసాలు, చర్చలు నిర్వహించారు. నగరాలలో చేయవలసినటువంటి కార్యక్రమాల గురించి మార్గదర్శకం ఇచ్చారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతి పునర్నిర్మానం అవుతుందని తెలిపారు.

# కోట్లాది భారతీయుల భావోద్వేగం హిందీ

- ప్రజలకు, పాలనకు బలమైన వారధి
- అందుకే హిందీని భారత రాజభాషగా ఆమోదించింది
- మన హృదయానికి అత్యంత చేరువైనది మాతృభాషే
- శాస్త్ర, పరిశోధన, మెడికల్ పత్రాలన్నీ మాతృభాషలో ఉంటే మారుమూల గ్రామాలకు జానం చేరువవుతుంది
- హిందీ సహా భారతీయ భాషలన్నింటికీ సమాన గౌరవం, అవకాశాలు లభిస్తేనే భారత ఏకత్వం మరింత బలపడుతుంది
- గుజరాత్ 'హిందీ దివస్' కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రసంగం
- అమిత్ షా, గుజరాత్ సీఎంసహా పలువురు హాజరు





**అహ్మదాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

"హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదు. కోట్లాది భారతీయుల భావోద్వేగాలు, సంస్కృతికి ప్రతిరూపం." అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. 'హిందీ దివస్' ను పురస్కరించుకుని ఆదివారం రోజున గుజరాత్ లోని అహ్మదాబాద్ లో నిర్వహించిన హిందీ కేంద్ర హెూంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, కేంద్ర న్యాయ రాష్ట్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, పార్లమెంటరీ రాజభాషా కమిటీ ఉపాధ్యక్షులు భర్తృహరి మహతాబ్, స్థానిక ఎంపీ దినేష్ మక్వానా, ప్రఖ్యాత గుజరాతీ విద్యావేత్త ప్రొఫెసర్ విజయ్ పాండ్యా తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నరంటే...

భాష అనేది నాగరికత మరియు సంస్కృతికి ఆత్మ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లుగా భాష కేవలం వ్యక్తీకరణ సాధనం మాత్రమే కాదు, అది మన సంస్కృతి, సంప్రదాయం, జాతీయ చైతన్యానికి ఆత్మ. మోదీ నాయకత్వంలో భారత్ నేడు ఆత్మనిర్భరత వైపు, విశ్వగురువుగా మారే దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఆత్మనిర్భర భారతానికి అతి పెద్ద శక్తి దాని స్థానిక భాషలు, మాతృభాషలే. మోదీ నాయకత్వంలో రూపొందిన జాతీయ విద్యా విధానంలో భారతీయ భాషలకు విద్య, జ్ఞానానికి మూలాధారంగా ప్రాధాన్యం ఇవ్వబడింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో హిందీ, భారతీయ భాషలను సాంకేతికత, పరిపాలనలో విరివిగా ప్రాచుర్యం పొందేలా చేస్తున్నారు. అట్లాగే రాజభాషా విభాగం ఎన్నో ప్రాజెక్టులను ఆరంభించింది. వాటి ద్వారా హిందీతోపాటు ఇతర భారతీయ భాషలు డిజిటల్ యుగంలో మరింత శక్తివంతం అయ్యాయి. భాష అనేది కేవలం సంభాషణ సాధనం కాదు. అది ఆలోచనలు, భావాలు, సంస్కారాల వాహకురాలు. అది మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షకురాలు. సమాజ అభివృద్ధికి పునాది. మన గుర్తింపులో అంతర్భాగం. మాతృభాష మన హృదయానికి అత్యంత చేరువైనది. విదేశీ భాషలు మన జ్ఞానం, అవకాశాలను విస్తరిస్తాయి. అందువల్ల ప్రతి భాషను సంరక్షించడం, గౌరవించడం మన ప్రధాన కర్తవ్యంగా భావించాలి.

గత కొన్ని సంవత్సరాలలో రాజభాషా విభాగం అనేక చారిత్రాత్మక కార్యక్రమాలను చేపట్టింది. హిందీ శబ్ద సింధు డిజిటల్ నిఘంటువులో ప్రస్తుతం ఏడు లక్షలకు పైగా పదాలు ఉన్నాయి. అందులో సుమారు ఇరవై ఐదు వేల పదాలు భారతీయ భాషల నుండి సేకరించబడ్డాయి. ఇది కేవలం హిందీకి విస్తరణ మాత్రమే కాదు, భారతీయ భాషల మధ్య ఒక సంధాన సేతును నిర్మించడం కూడా. భారతీయ భాషా విభాగ ప్రాజెక్ట్ హిందీ, భారతీయ భాషల మధ్య సమన్వయానికి అద్భుతమైన ఉదాహరణ. కంఠస్థ్, అనువాద్ సాధన్ మరియు ఇతర సాంకేతిక టూల్స్ , రాజభాషా అమలును సులభతరం చేసి ఆధునికతను చేర్చాయి. ఈ పరికరాలు హిందీ మరియు భారతీయ భాషలను పరిపాలన, విద్య, సాంకేతికతలతో అనుసంధానిస్తున్నాయి. ఈ రోజుల్లో హిందీ ప్రపంచ వేదికపై బలమైన స్థానంలో నిలిచింది. విద్య, కమ్యూనికేషన్, పరిపాలన భాషగా హిందీ ప్రాధాన్యం నిరంతరం పెరుగుతోంది. హిందీ సినిమా, సాహిత్యం, జర్నలిజం దీనిని ప్రజాదరణలో కొత్త ఎత్తులకు తీసుకెళ్లాయి. విదేశాలలో కూడా కోట్ల మంది హిందీ మాట్లాడుతున్నారు, అర్థం చేసుకుంటున్నారు. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై హిందీకి వచ్చిన అంగీకారం, భారతదేశ సాంస్కృతిక శక్తికి ప్రతీక. హిందీ రాజభాషా కావడంతో ప్రభుత్వ పనితీరులో ఒక విధమైన సమన్వయం వచ్చింది. ప్రభుత్వ పత్రాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు (కరస్పాండెన్స్) హిందీలో లభించడం వలన ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య దూరం తగ్గింది. సాధారణ పౌరుడికి నేరుగా పాలనతో సంభాషించే సౌకర్యం లభించింది. ఇక్కడ మీకో విషయం చెప్పాలనుకుంటున్నా. నేను హిందీయేతర రాష్ట్రమైన తెలంగాణ నుంచి వచ్చాను. కానీ అమిత్ షా ప్రేరణతో అన్ని ప్రభుత్వ పనుల్లోనూ, మాట్లాడే భాషలోనూ హిందీని సులభంగా ఉపయోగిస్తున్నాను.

ఇక ముందు హిందీ మరియు భారతీయ భాషలకు విద్య, వ్యాపారం, సాంకేతికతసహా అన్ని రంగాల్లో స్థానం ఇవ్వాలి. జ్ఞానం, విజ్ఞానం, అంతర్జాతీయ పరిశోధనల నిలయాలు కావాలి. మన మాతృభాష ఇల్లు, కుటుంబం వరకు మాత్రమే పరిమితం కాకుండా, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు ఆధారమవ్వాలి. ప్రయోగశాలల పరిశోధన పత్రాల్లో చోటు పొందాలి. అంతర్జాతీయ వేదికలపై కూడా సమానమైన ప్రాధాన్యం కలిగి నిలవాలి. హిందీ మరియు ఇతర భారతీయ భాషల్లోనే మెడికల్ పరిశోధనా పత్రాలను రాస్తే, ఆ జ్ఞానం దేశంలోని ప్రతి మూలకు సులభంగా చేరుతుంది. ఇంజనీరింగ్, సాంకేతిక సంస్థల్లో మెషీన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో పరిశోధనలు మన భాషల్లోనే జరిగితే, జ్ఞానపు ప్రజాస్వామీకరణ నిజంగా సాధ్యమవుతుంది. కోర్టుల్లో తీర్పులు స్థానిక భాషల్లో అందుబాటులో ఉంటే, న్యాయం ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభంగా అందుతుంది. మన మాతృభాష శాస్త్రీయ పరిశోధన భాషగా, పరిశ్రమ-వ్యాపార భాషగా, డిజిటల్ సంభాషణ భాషగా, అంతర్జాతీయ దౌత్య భాషగా మారేలా చూడాల్సిన అవసరం మనందరిపైనా ఉంది. భారత యువ శాస్త్రవేత్తలు హిందీ, భారతీయ భాషల్లోనే పరిశోధనలు చేయాలి. వ్యాపారవేత్తలు తమ వ్యాపార మోడళ్లను ఈ భాషల్లోనే సృష్టిస్తే, సాంకేతిక పరికరాలు ఈ భాషల్లోనే సులభంగా అందుబాటులో ఉంటే, అప్పుడు మాత్రమే నిజమైన అర్థంలో ఆత్మనిర్భర్ భారత్ స్వప్నం సాకారం అవుతుంది. అంతిమంగా హిందీతో పాటు అన్ని భారతీయ భాషలకు సమాన గౌరవం, అవకాశాలు లభిస్తేనే భారత ఏకత్వం మరింత బలపడుతుంది. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా నాయకత్వంలో హిందీ, భారతీయ భాషల యాత్ర నిరంతరం ముందుకు సాగుతుందని, భారతదేశాన్ని ఆత్మనిర్భర్, విశ్వగురువుగా తీర్చిదిద్దడంలో ఇది విశేషమైన పాత్ర పోషిస్తుందనడంలో సందేహం లేదు.

# నరేంద్ర మోదీ క్యాడర్‌కి ప్రోత్సాహం, సంస్థాగత బలోపేతం

*"ఒక సంస్థ సమోన్నతంగా ఎదగడానికి... కార్యకర్తల అంకిత భావమే ముఖ్యం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితానికి, ఆయన సంస్థాగత దార్శనికతకు ఇదే తారక మంత్రం. సంస్థకు కార్యకర్తలే ప్రాణమని ప్రధాని మోదీ ఎప్పుడూ భావిస్తారు. వారికి ప్రోత్సాహం, శిక్షణ, సాధికారతను అందించడం ఆయన చేపట్టే ప్రధాన కార్యకలాపాల్లో అగ్రభాగాన ఉన్నాయి. సంస్థ అంటే కేవలం విధానపరమైనదే కాదని, దాని అసలు బలం కార్యకర్తల సామర్థ్యం, క్రమశిక్షణ, అంకితభావంలో ఉందని ఆయన విశ్వసిస్తారు.*



నరేంద్ర మోదీ 1970... తొలినాళ్లలోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రచారక్ (పూర్తి స్థాయి కార్యకర్త)గా మారారు. 1977లో ఆత్యయిక పరిస్థితి అనంతరం.. విభాగ్ ప్రచారక్‌గా తనను తాను నిరూపించుకున్నారు. కార్యకర్తలను తయారు చేయడంలోనే ఆయన సామర్థ్యం ఉంది. 1980ల ఆరంభంలో గుజరాత్‌లో ఆర్ఎస్ఎస్ ప్రభావం పరిమితంగా ఉండేది. ఆరోజుల్లో ఒక తాలూకా పరిధిలో చిన్న 'శాఖ'ను ప్రారంభించడం అంటే గొప్ప విజయంగా పరిగణించేవారు. కానీ యువకుడైన మోదీ ఆలోచన భిన్నం. "ప్రతి గ్రామంలోనూ ఓ శాఖ ఉండాలి" అని చెప్పేవారు. శాఖల ఏర్పాటు చేసే బాధ్యతను కార్యకర్తలకు అప్పగించి.. సమయానుగుణంగా, ప్రగతిని సమీక్షించేవారు. ముఖ్య శిక్షక్ ఎవరు ఏ కార్యకలాపాలు నిర్వహించారు ఎవరు, ఎందుకు గైర్హాజరు అయ్యారు తదితర వివరాలను నిశితంగా పరిశీలించేవారు.

1985లో ఆర్ఎస్ఎస్ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో.. కర్ణావతి (అహ్మదాబాద్)లో పెద్ద శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారుగా 5,000 మంది కార్యకర్తలు హాజరయ్యారు. దీన్ని నిర్వహించడానికి మోదీ ఊరూరా తిరిగి, యువతతో సమావేశమై యూనిఫాం కొనుగోలు చేయాలని ప్రోత్సహించేవారు. ఫలితంగా.. వందల మంది యువత కొత్తగా శిబిరంలో చేరారు. అంతే కాకుండా.. సంస్థతో శాశ్వత అనుబంధాన్ని పెంచుకున్నారు. ఇది గుజరాత్ ప్రాంతలో కొత్త శక్తిని నింపి, పెద్ద ఎత్తున కార్యకర్తల నిర్మాణానికి నాంది పలికింది.

కార్యకర్తలకు క్రమపద్ధతిలో, వ్యవస్థీకృత విధానంలో పనిచేయడం మోదీ నేర్పించారు. ఉదాహరణకు, 1980ల తొలినాళ్లలో రాజ్‌కోట్‌లో ఉన్న పీడీ మాలవీయ కళాశాలలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారితో సంస్థ ప్రభావాన్ని అంచనా వేయడానికి స్థానికంగా సర్వే ఎలా నిర్వహించిందీ, గణాంక పద్ధతులను ఉపయోగించి ఫలితాలను విశ్లేషించడాన్నీ ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇది వినూత్న అనుభవమే కాకుండా.. సంస్థను బలోపేతం చేయడానికి ఆధునిక పద్ధతులు, క్రమానుగుణ ఆలోచన అవసరమనే సందేశాన్ని ఇస్తుంది.

ప్రవర్తన, మర్యాద విషయంలో ఆచరణాత్మక ఉదాహరణలతో కార్యకర్తలకు ఆయన స్ఫూర్తిని అందించేవారు. వ్యవస్థీకృతంగా ఉండటం, లోపలికి వెళ్లే ముందు తలుపు తట్టడం, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం మనస్ఫూర్తిగా అడిగి తెలుసుకోవడం లాంటి చిన్న చిన్న అలవాట్లే వారిని బాధ్యతాయుతమైన, గౌరవప్రదమైన కార్యకర్తలుగా మార్చాయి. ఆయన అందించిన శిక్షణ.. కార్యకర్తలను సంస్థలో సభ్యులుగా మాత్రమే కాకుండా.. సమాజంలో ఆదర్శవంతమైన ప్రతినిధులుగా తీర్చిదిద్దింది. కష్ట సమయాలు, దురదృష్టకరమైన సంఘటనలు ఎదురైనప్పుడు కార్యకర్తలు, వారి కుటుంబాలకు వ్యక్తిగత నైతిక మద్దతును మోదీ అందించారు. ఈ విషయాన్ని ఇప్పటికీ చాలామంది కార్యకర్తలు కృతజ్ఞతతో గుర్తు చేసుకుంటారు.

1987లో గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంస్థాగత కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం కూడా.. రాజకీయ రంగంలో సైతం కార్యకర్తలను తయారు చేసుకునేందుకు ఇదే పద్ధతిని అనుసరించారు. 1980ల్లో బీజేపీ నిర్వహించిన 'సంస్థాగత ఉత్సవం'లో వేల మంది నూతన కార్యకర్తలు పార్టీలో చేరారు.

క్రమశిక్షణ, జవాబుదారీతనం. ఇవీ మోదీ పనితీరుకు పునాది. నిబద్ధతతో కూడిన ఈ విలువలే బలమైన సంస్థకు ప్రధాన ఆధారాలని ఆయన కార్యకర్తలకు బోధించారు. ఆయన ఏనాడూ సమావేశాలకు ఒక్క నిమిషం కూడా ఆలస్యంగా రాలేదు. ఎవరైనా ఆలస్యంగా వస్తే.. వారిని బయటే ఉంచి కార్యక్రమంలో పాల్గొనమనేవారు.

సామాజిక సమతౌల్యం, పార్టీలో ఎన్నికల వ్యూహం - రెండింటిని అదించడం ద్వారా పార్టీకి సరికొత్త దిశను మోదీ అందించారు. ఆఫీసు బేరర్ల ఎంపికలో అన్ని సామాజిక వర్గాలూ ఉండేలా చూశారు.

1987 అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 'బూత్ గెలుద్దాం' అనే ఆయన వ్యూహాన్ని అనుసరించి.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉత్సాహంతో, దిశానిర్దేశంతో పనిచేశారు. ఇవే కాదు, తన వ్యక్తిగత ప్రవర్తన ద్వారా కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్నీ, సామర్థ్యాన్నీ మోదీ నింపారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి ఆయన పదే పదే భరోసాను అందిస్తూ, బూత్ స్థాయి వ్యవస్థ, సభ్యత్వం వివరాలు, సమష్టి కృషి ప్రాధాన్యం గురించి వివరించేవారు. ఫలితంగా కొన్ని నెలల్లోనే.. లక్షల మంది కొత్త సభ్యులు చేరడంతో క్యాడర్ మరింత బలోపేతమైంది. బీజేపీ సంస్థాగత కార్యదర్శిగా అల్పాహార సమావేశాలకు ఆయన శ్రీకారం చుట్టారు. దీని ద్వారా కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు పార్టీతో మానసికంగా అనుసంధానమయ్యారు.

కార్యకర్తలను తయారు చేసుకోవడంలో పద్ధతి, వ్యూహానికి మాత్రమే మోదీ తనను తాను పరిమితం చేసుకోలేదు. సున్నితమైన, దూరదృష్టి కలిగిన నాయకులుగా ఎలా మారాలో కూడా వారికి నేర్పించారు. జూనియర్లకు సహకరిస్తూ, బాధ్యతలు భుజాన వేసుకోవాలని సీనియర్ కార్యకర్తలను ఆయన కోరారు. విమర్శలకు సమతూకంగా స్పందించడం, పొగడ్తల విషయంలో సంయమనం పాటించడం... ఈ రెండూ మోదీ క్యాడర్ నిర్మాణ వ్యూహంలో భాగం.

సంస్థ అసలు బలం దాని కార్యకర్తల్లోనే ఉంటుందన్న మోదీ దృక్పథం ఎల్లప్పుడూ సుస్పష్టం. క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సేవాభావంతో నిండిన కార్యకర్తలు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా జాతీయ ఆసక్తికే ప్రాధాన్యమిస్తారు. అందుకే సంస్థ ప్రస్తుతం కేవలం రాజకీయ శక్తిగా మాత్రమే కాకుండా.. శక్తిమంతమైన సాంస్కృతిక స్పృహతో ఉంది. క్యాడర్ నిర్మాణంలో ఆయన ప్రయాణం భవిష్యత్తు తరాలకు ఓ సందేశాన్ని అందిస్తోంది. అదేమంటే- 'వేర్లకు పోషణ అందిస్తే.. కొమ్మలు వాటంతట అవే వస్తాయి. వృక్షం ఏళ్ల తరబడి నిలబడి ఉంటుంది'.

**రచయిత**
**బీఎల్ సంతోష్**
**భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి.**
*ఈ అభిప్రాయాలు వ్యక్తిగతం.*





## బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

లిబర్టీ క్రాస్ రోడ్‌లో బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా చెరగని ముద్ర వేశారని, వారి దూరదృష్టి ఇప్పటికీ మనందరికీ ఆదర్శమని అన్నారు. భవిష్యత్ తరాలకు బూర్గుల స్ఫూర్తిదాయక నేతగా నిలిచారని పేర్కొన్నారు. వారి చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉందని తెలిపారు. యువతరానికి బూర్గుల రామకృష్ణారావు మార్గదర్శి అని గౌరవంతో గుర్తుచేశారు.

## హైదరాబాద్ నగరాభివృద్ధి అజెండాగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు

- పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అబివృద్ధి
- హైదరాబాద్ అబివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని జూబ్లీ హిల్స్ ఓటర్లు ఆశీర్వదించాలి.
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాలు కల్పన దిశగా సీఎం రేవంత్ రెడ్డి విజనరీగా పని చేస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గ పరిధిలో ఎల్లారెడ్డి గూడ జయప్రకాష్ నగర్ కాలనీ, ఇంజనీర్స్ కాలనీలో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వ నగరం అజెండాగా అభివృద్ధి చేయాలనే పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో ప్రతి డివిజన్ లో సీసీ రోడ్లు, పార్క్ లు తాగునీటి సరఫరా డ్రైనేజ్ వ్యవస్థ శానిటేషన్ తో క్లీన్ అండ్ గ్రీన్ గా కాలనీలు ఉంచి ,పరిశుభ్రత పాటిస్తూ మెరుగైన జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర అబివృద్ధి కొనసాగేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కార్పొరేటర్ సంగీత స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం

- ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డిమాండ్




**బషీర్ బాగ్ వెలుతురు 14 సెప్టెంబర్:**

హైదరాబాద్ బషీర్ బాగ్ ఎల్బీ స్టేడియం ముందు ఆందోళనకు దిగిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఆసియా కప్ లో భాగంగా దుబాయ్ లో జరగనున్న భారత్ పాక్ మ్యాచ్ ను బాయికట్ చేయాలని పిలుపునిచ్చిన ఆప్ నాయకులు కార్యకర్తలు పెహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతీయులను కిరాతకంగా చంపితే , బీసీసీఐ పాక్ తో మ్యాచ్ ఎలా పెడుతుందని ప్రశ్నించారు భారతీయులు ఎవరు ఈ మ్యాచ్ ను చూడొద్దని పిలుపునిచ్చిన ఆప్ నాయకులు ఈ సందర్భంగా పాక్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఆప్ నాయకులు.

# "నేపాల్లో ప్రజాస్వామ్య సంక్షోభం - నాయకుల స్వార్థం, యువత ఆగ్రహం"

*నేపాల్ అనే చిన్న దేశం భౌగోళికంగా ఎప్పుడూ భారతదేశం, చైనా అనే రెండు మహా దేశాల మధ్య ఒత్తిడులను ఎదుర్కొంటూ వస్తోంది. ఎప్పుడూ భూకంపాలు, వరదలు, కొండచరియలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలతో ఆ దేశ ప్రజలు కష్టాలను అనుభవిస్తూనే ఉన్నారు. 2015లో జరిగిన ఘోర భూకంపం తొమ్మిది వేలకుపైగా ప్రాణాలను బలి తీసుకుని దాదాపు 30 లక్షల మందిని నిరాశ్రయులుగా మార్చింది. నేటికీ ఆ బాధితులలో చాలామందికి సరైన సహాయం అందలేదు. ఇలాంటివి జరుగుతున్న సమయంలో రాజకీయ అస్థిరత, అవినీతి, తప్పుడు ఆర్థిక విధానాలు ప్రజల జీవన స్థితిని మరింత దిగజారుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా సోషల్ మీడియాలో నిషేధం విధించిన కేపీ శర్మ ఓలీ ప్రభుత్వ నిర్ణయం నేపాల్ యువతలో అసహనాన్ని, ఆగ్రహాన్ని రగిలించింది. ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్, మెసెంజర్, గూగుల్ ఆధారిత కొన్ని యాప్స్ సహా మొత్తం 26 అమెరికా యాప్‌లను నిషేధించడంతో, తమ కుటుంబ సభ్యులతో సంబంధాలు కొనసాగించడానికి వీటిపై ఆధారపడే నేపాలీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ముఖ్యంగా విదేశాల్లో 40 శాతం వరకు వలస వెళ్ళిన యువత ఉన్న నేపాల్‌లో, వారి కుటుంబాలకు ఈ యాప్‌లు ప్రాణాధారం వంటివి. ఇలాంటి పరిస్థితుల్లో నిషేధం ప్రజల రోజువారీ జీవితంపై పెద్ద దెబ్బ కొట్టింది. ఫలితంగా కాఠ్మాండూ రాజధానిలో మొదలైన నిరసనలు దేశమంతటా వ్యాపించాయి. యువత రోడ్లపైకి వచ్చి తమ కోపాన్ని వ్యక్తపరిచారు.*

ఈ నిరసనలు క్రమంగా హింసాత్మకంగా మారి పోలీసులతో ఘర్షణలకు దారితీశాయి. 19 మంది మృతిచెందగా, 150 మందికి పైగా గాయపడ్డారు. పరిస్థితి అదుపు తప్పడంతో అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ ప్రకటించారు. సైన్యాన్ని కూడా వీధుల్లోకి దింపడం జరిగింది. అయినప్పటికీ యువత వెనక్కి తగ్గలేదు. తాము 'జెన్‌జీ'గా పిలిచే ఈ తరం తమ భవిష్యత్తు కోసం, అవినీతి రహిత సమాజం కోసం పోరాటం చేస్తున్నామనే ధైర్యంతో ముందుకు సాగింది. నిజానికి సోషల్ మీడియా నిషేధం కేవలం ఒక చిచ్చుబుడ్డి మాత్రమే. దాని వెనుక దశాబ్దాలుగా పేరుకుపోతున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలన్నీ కలసి ఒక విప్లవాత్మక పరిస్థితిని సృష్టించాయి.నేపాల్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే ప్రజలకు చేసిన మోసాలే ఎక్కువ కనిపిస్తాయి. ఒకప్పుడు రాజ్యంగా ఉన్న ఈ దేశంలో రాచరికానికి వ్యతిరేకంగా ప్రజలు లౌకిక ప్రజాస్వామ్య గణతంత్రాన్ని కోరుకున్నారు. 2008లో రాచరికాన్ని రద్దు చేసి గణతంత్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఆ తర్వాత ప్రజల కలలు నెరవేరలేదు. కేవలం అధికార పోట్లాటలు, పదవీ లోలుపు, స్వార్థపరమైన విధానాలే కొనసాగాయి. గత 15 సంవత్సరాల్లోనే 14 ప్రభుత్వాలు మారడం దీని ప్రత్యక్ష సాక్ష్యం. ఓలీ, దేవ్బా, ప్రచండ వంటి నాయకుల చుట్టూ తిరుగుతున్న రాజకీయాల్లో ప్రజల సంక్షేమం ఎప్పుడూ ప్రాధాన్యత పొందలేదు. ఇంత వరకూ వచ్చిన ప్రభుత్వాలు ప్రతిసారీ ప్రజలకు కొత్త కొత్త వాగ్దానాలు చేస్తూ వచ్చాయి. కానీ అవన్నీ కాగితాల మీదనే మిగిలిపోయాయి.ఆర్థిక వ్యవస్థ విషయానికి వస్తే నేపాల్ ప్రస్తుతం దాదాపు కుప్పకూలే స్థితికి చేరుకుంది. అంతర్గత అప్పులు జీడీపీలో 22 శాతానికి పైగా పెరిగాయి. విదేశీ రుణభారం 24.56 శాతం వరకు చేరింది. దేశ స్థూలదేశీయోత్పత్తి (GDP)లో వృద్ధి రేటు ఆశించినంత స్థాయిలో లేదు. తలసరి ఆదాయం కేవలం 1460 డాలర్లే. యువతలో నిరుద్యోగం 20 శాతానికి పైగా ఉంది. ఇలాంటప్పుడు యువత పెద్దఎత్తున విదేశాలకు వలస వెళ్ళక తప్పలేదు. అంచనాల ప్రకారం నేపాల్‌లోని యువతలో దాదాపు 40 శాతం మంది వలస వెళ్ళారు. నేపాల్‌లో 65 శాతం కుటుంబాలు వారి బతుకును విదేశాల్లో పనిచేస్తున్న వారి రమిటెన్స్‌పై ఆధారపడి కొనసాగిస్తున్నాయి. రమిటెన్స్ లేకుండా నేపాల్ ఆర్థిక వ్యవస్థ ఒక రోజుకూడా నిలబడలేనని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ ఈ వలసలతో ఏర్పడిన సామాజిక సమస్యలు, కుటుంబ విభజనలు, సాంస్కృతిక దెబ్బలు ఎవరూ పట్టించుకోవడం లేదు.విద్యా, వైద్య రంగాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. నాణ్యమైన విద్యా అవకాశాలు లేకపోవడం వల్ల మళ్లీ యువతలో పెద్దఎత్తున వలసలు పెరుగుతున్నాయి. వైద్య సదుపాయాలు కూడా



అసమానంగా ఉన్నాయి. రాజధానిలో కొంత సదుపాయం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు కూడా అందుబాటులో లేవు. రోడ్లు, రవాణా, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు లేకపోవడం ప్రజలను మరింత అసహనానికి గురిచేస్తోంది. ఈ అసంతృప్తి ఇన్నేళ్లుగా గూడుకట్టుకుని ఇప్పుడు ఒకేసారి పేలిపోయింది.ప్రకృతి వైపరీత్యాలు కూడా నేపాల్‌ను పదే పదే వెనక్కి నెడుతున్నాయి. భూకంపం, వరదల కారణంగా లక్షలాది మంది నిరాశ్రయులవుతుంటారు. పంటలు నాశనం అవుతాయి. ప్రభుత్వ సహాయం చాలా నెమ్మదిగా, అవినీతితో నిండిపోయి చేరుతుంది. 2015 భూకంపం తర్వాత వచ్చిన అంతర్జాతీయ సహాయాన్ని కూడా నాయకులు దోచుకున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఇక మౌనం వహించలేకపోతున్నారు.
నేపాల్ రాజకీయ వ్యవస్థలో అవినీతి అంతగా పాతుకుపోయింది కాబట్టి ప్రతి ప్రాజెక్టు, ప్రతి ప్రభుత్వ రంగ సంస్థ, ప్రతి సహకార సంఘం దోపిడీకి గురవుతోంది. ప్రజాధనం నెత్తుటి చెమటతో సంపాదించిన పన్ను డబ్బు అన్నీ నాయకుల జేబులోకే పోతున్నాయి. యువత ఈ దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, "ఇక్కడ భూకంపాలు రావాల్సిన పనిలేదు, అవినీతి వల్లనే నేపాల్ వణుకుతోంది" అనే బ్యానర్లు పట్టుకున్నారు.

సోషల్ మీడియా నిషేధం ఈ కోపానికి కేవలం దారితీసిన ఒక కారణం మాత్రమే. అసలు సమస్యలు పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, అవినీతి, విద్యా%-%వైద్య సదుపాయాల లేమి. ఈ పరిస్థితులను సరిదిద్దే బదులు ప్రభుత్వం ప్రజల స్వరాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం పరిస్థితిని మరింత విషమం చేసింది. పోలీసులు కాల్పులు జరపడం, సైన్యాన్ని పంపడం వంటి చర్యలు ప్రజల ఆగ్రహాన్ని మరింత పెంచాయి.
ప్రస్తుత పరిస్థితి భారత్‌కూ ఎంతో ప్రాధాన్యం కలిగిఉంది. నేపాల్‌తో భారత్‌కు సాంస్కృతికంగా, చారిత్రకంగా, ఆర్థికంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. లక్షలాది నేపాలీలు భారత్‌లో పనిచేస్తున్నారు. రెండు దేశాల మధ్య ఓపెన్ బోర్డర్ విధానం ఉంది. భద్రతా పరంగా నేపాల్‌లో కల్లోలం కొనసాగితే భారత్‌కూ దాని ప్రభావం తప్పదు. చైనా కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని నేపాల్‌లో తన పట్టు పెంచుకోవడానికి ప్రయత్నిస్తుంది. కాబట్టి భారత్ జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంది. యువత 'జెన్‌జీ'గా తమను పిలుచుకుంటూ ఈ నిరసనల్లో ముందుండటం ఒక కొత్త సంకేతం. ఇది కేవలం సోషల్ మీడియా కోసం కాకుండా తమ భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటమని వారు స్పష్టంగా చెబుతున్నారు. అవినీతి రహిత నేపాల్, స్థిరమైన ప్రజాస్వామ్యం, నాణ్యమైన విద్యా, వైద్య వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్థిరత్వం – ఇవన్నీ యువత డిమాండ్లు. నేపాల్ నాయకులు ఇప్పటికీ కళ్ళు తెరవకపోతే ఈ నిరసనలు మరింత విస్తరించవచ్చు. పరిస్థితులు అదుపు తప్పితే మరోసారి దేశంలో సివిల్ వార్ వంటి పరిస్థితి రావచ్చు. ఇలాంటి దశకు వెళ్లకముందే ప్రభుత్వం ప్రజలతో నిజాయితీగా మాట్లాడి, నిషేధాలను ఎత్తివేసి, అవినీతి నిర్మూలన, ఆర్థిక సంస్కరణల దిశగా కాంక్షిత చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో ఓలీ ప్రభుత్వం కూడా పదవి కోల్పోవడం ఖాయం. ఇప్పటికే హోం మంత్రి రాజీనామా చేయడం ఈ నిరసనల తీవ్రతను చూపిస్తోంది.మొత్తం చూస్తే, నేపాల్‌లో ఈరోజు జ్వలిస్తున్న ఆగ్రహం ఒక్క రోజులో పుట్టింది కాదు. దశాబ్దాలుగా పేరుకుపోతున్న సమస్యలన్నీ కలిసి ఇప్పుడు అగ్నిపర్వతంలా విస్ఫోటనం చెందాయి. పేదరికం, నిరుద్యోగం, అవినీతి, రాజకీయ అస్థిరత, ప్రకృతి వైపరీత్యాల కష్టాలు %–% ఇవన్నీ కలిసి ఒక తరం మొత్తాన్ని వీధుల్లోకి నెట్టేశాయి. ఇక నుంచి నేపాల్ నాయకులు ప్రజల ఆకాంక్షలను గౌరవించి, నిజమైన ప్రజాస్వామ్యానికి, పారదర్శక పాలనకు పునాది వేయకపోతే ఆ దేశ భవిష్యత్తు మరింత అంధకారమవుతుంది.


మన్నారం నాగరాజు



## ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి


**- తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు లోకిని రాజు**

**బషీర్ బాగ్ వెలుతురు 14 సెప్టెంబర్:**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకాల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.హైద్రాబాద్, బషీర్బాగ్ లో తెలంగాణ ఆదివాసీ ఎరుకాల సంఘం,ఉద్యోగుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.రాజ్యాంగం ఏర్పడ్డ నటి నుండి నేటి వరకు లంబాడి,కోయ,గోండు,తెగలు మాత్రమే ఎమ్మెల్యే లు,మంత్రులు అయ్యారు.వారు వారి తెగకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి తమ జాతికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం 3.5కోట్ల తో కేటాయించిన ఎకరం భూమిలో ఎరుకాల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం 5.5కోట్ల బడ్జెట్ కేటాయించి,ఎరుకాల జాతిని గుర్తించి ఒక ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎరుకాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ సదానందం,ప్రధాన కార్యదర్శి రవి కుమార్,నర్సింహ,వనం రమేష్, నాగులు, ఆనంద్, రాజు, రాజశేఖర్, శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మేధా హై స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి.

**- బిజెపి నాయకురాలు ఎం.రాజేశ్వరి.**

**బషీర్బాగ్ వెలుతురు 14 సెప్టెంబర్:**
సికింద్రాబాద్ లో పగలంతా తరగతులు నిర్వహిస్తూ రాత్రంతా మత్తు పదార్థాలు తయారు చేస్తున్న మేధా హై స్కూల్ గుర్తింపును వెంటనే రద్దుచేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకొని తెలంగాణ యువత జీవితాలను కాపాడాలని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఇటీవలే 12 కోట్ల డ్రగ్స్ పట్టుబడ్డాయని అది మర్చిపోకముందే



విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన తరగతి గదుల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం క్షమించని చర్య అని విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని రాజేశ్వరి డిమాండ్ చేశారు. 2023లో అధికారంలోకి రాకముందు మొట్టమొదటి సంతకం బెల్ట్ షాపులపైనే అని పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ యువత బతుకు చిత్తు కాకూడదంటే మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలని మద్యాన్ని ఆదాయాన్ని మార్గంగా మాత్రమే చూడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరుణశ్రీ, పాల్గొన్నారు...

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**తిరుమలగిరి( సాగర్) వెలుతురు (న్యూస్) సెప్టెంబర్ 14:**
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి (సాగర్) మండలం, ఎల్లాపురంతండా లో బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి దపార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్సీ కి తండా గిరిజన మహిళా మణులు హారతులతో స్వాగతం పలికి,బి.ఆర్.యస్ పార్టీ యువకులు బాణాసంచ కాల్చి,తండాలో భారీ ర్యాలీ నిర్వహించి,మండల,తండా బి.ఆర్.యస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమాలుగాని హామీలు ఇచ్చి,అధికారంలో వచ్చిన తర్వాత ప్రజలను ఇబ్బంది పెట్టే,ఈ కాంగ్రెస్ పార్టీనీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొందపెట్టి,బి.ఆర్.యస్ పార్టీ నీ స్వాగతియ్యాలనీ పార్టీ నాయకులను సూచించారు.వ్యవసాయ రంగంపై అవగాహన లేని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్యేలుగా కొనసాగే అర్హత లేదు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు బి.ఆర్.యస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి,పార్టీ పునర్ వైభవానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో..... తాజా మాజీ జడ్పీటీసీ



శ్రీమతి అంగోతు సూర్య భాస్య నాయక్,మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,తాజా మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు,యువ నాయకులు మెరావత్ ముని నాయక్(ఆస్ట్రేలియా),తాజా మాజీ సర్పంచ్ లు,తుడుం ముత్తయ్య,కోటియా నాయక్,భిక్షా నాయక్,పురుషోత్తం యాదవ్,హాలియా బి.ఆర్.యస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన అంజి యాదవ్,దేవు నాయక్,జిల్లా నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, గ్రామ బి.ఆర్.యస్ ప్రధాన కార్యదర్శి సర్మన్ నాయక్, కుర్ర లాలు నాయక్, తావు నాయక్, బాలు నాయక్, పార్టీ నాయకులు, బాలు నాయక్, రాజు నాయక్, రఘు నాయక్, రమేష్ నాయక్, లాలు నాయక్, సలీం, శంకర్, అంజి నాయక్, రమేష్, మత్రు నాయక్, చవ్వా నాసర్ రెడ్డి, కోటిరెడ్డి, రావులపాటి ఎల్లయ్య, కుర్ర బాబురావు నాయక్, రాందాస్ నాయక్, గంగరాజు యాదవ్,రాజు యాదవ్, పెద్దబోయిన బిచ్చలు, బొల్లేపల్లి నరసరాజు, పాతనబోయిన సురేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

### దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని కలిసిన శివాలయం ప్రధాన అర్చకులు



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 14:**
మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో దసరా పండుగ పురస్కరించుకొని నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని నల్లగొండలోని తన నివాసంలో శివాలయం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం, శివశక్తి పీఠం, ఉత్సవ కమిటీ సభ్యులు సాధారణంగా కలిసి దంపతులను
శాలువాతో సన్మానించి శివశక్తి పీఠం జ్ఞాపికను అందజేసి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, అర్చకులు శ్రీరామోజు మహేష్, తిరందాసు శ్రవణ్, దామోదర్ పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 49, 54 బూత్ లో నూతన కమిటీ లను నియమించిన అధ్యక్షురాలు కడారి కల్పన

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 14:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఈరోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగేడు పల్లి కి సంబంధించిన బూత్ కమిటీలు సీనియర్ నాయకుల సమక్షంలో ప్రకటించడం జరిగింది.49 మరియు 54 వ బూత్ అధ్యక్షులుగా కడ్తాలా శ్రీను సిలివేరు సురేష్ ప్రధాన కార్యదర్శులుగా వర్గాల శివ అరిగే లింగస్వామి ని ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బూతులలో గల సమస్యలను మున్సిపల్ శాఖ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరినారు అదేవిధంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య మాట్లాడుతూ బూత్ కమిటీ అధ్యక్షులకు పార్టీ విధివిధానాలను దిశా నిర్దేశం చేసినారు యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు కడారి ఐలయ్య తోకల సాయికుమార్ బత్తుల జనార్ధన్ గౌడ్ చికూరి ప్రభాకర్ గుండెబోయిన వేణు తూర్పునూరి లక్ష్మణ్ గౌడ్ నేదునూరి గణేష్ బత్తుల రాజశేఖర్ జట్ట ముత్యాలు కేతరాజు మహేష్ సిలివేరు శ్రీకాంత్ సిలివేరు బ్రహ్మం పి .శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి ఇ. దామోదర్ రెడ్డి బి. గణేష్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన హాస్టల్ డైలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి

**- తెలంగాణ గిరిజన హాస్టల్ మరియు ఆశ్రమం పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వర్కర్ల ఆవేదన**

**బషీర్బాగ్ వెలుతురు 14 సెప్టెంబర్ :** తెలంగాణ గిరిజన హాస్టల్ మరియు ఆశ్రమం పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వర్కర్లు గత మూడు రోజులు గా జిల్లాల్లో నిరువదక సమ్మె చేస్తున్నాము రేపు అన్ని జిల్లా కలెక్టర్లను ఐటిడిఏ పిఓ లను మా యొక్క డిమాండ్ల కొరకు అన్ని జిల్లాలో ఉన్న వర్కర్లు అందరం కలుస్తాం మా సమస్యలు సమాన పనికి సమాన వేతనం టైం స్కేలు పాత పద్ధతిలో వేతనాలు చెల్లించాలి అన్నారు. చనిపోయిన వారికి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి జిల్లాల్లో అధికారులు బెదిరిస్తున్నారు బెదిరిస్తే ఇంకా సమ్మె ఉధృతం చేస్తాం తక్షణమే పైన ఉన్న డిమాండ్లను అమలు చేయాల్సిందిగా కోరుతున్నాము లేదంటే ఇంకా ఉద్ధృతం చేస్తాం దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా మా మీద శ్రద్ధ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం ఇప్పటికే మీకు జిల్లాలో ఏం జరుగుతుంది అన్న రిపోర్టు



ఇంటిలిజెంట్ ద్వారా మీకు వచ్చే ఉంటుంది కనుక ఈ విషయంపై తమరు మా గిరిజన శాఖ మంత్రిని కూడా మేము రెండు సార్లు కలవడం జరిగింది మేము వారికీ చెప్తున్నాం కానీ ఇంతవరకు మాకు ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేదు తక్షణమే మమ్మల్ని పిలిచి చర్చలు జరపాల్సిందిగా కోరుతున్నాము జిల్లాల్లో అధికారులు మాకు హైదరాబాద్ నుంచి ఫోన్ వచ్చింది మిమ్మల్ని తీసేస్తున్నాము అని బెదిరిస్తున్నారు ప్రచారం చేస్తున్నారు అట్లా జరిగితే ఇంకా బీభత్యము ధర్నా చేస్తాం కనుక మేము సామరసంగా చేస్తున్నాము మీరు దయచేసి తక్షణమే మా యొక్క ట్రైబల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో చర్చించి మాకు టైం స్కేల్ అన్నది ఖచ్చితంగా వచ్చేలాగా చూడాలి మేము ఎందుకు అడుగుతున్నాం అంటే టైం స్కేలు కొంతమంది మా వర్కర్లే కోర్టుకు వెళితే వాళ్లకు టైం స్కేల్ ఇవ్వమని ఇచ్చింది వాళ్లకు కూడా కమిషన్ ఆఫీస్ నుంచి టైం స్కేల్ ఇవ్వమని ఇచ్చారు ఆదేశాలు ఇచ్చారు ఇప్పుడు చేస్తున్నారు కూడా చాలామంది కావున దయచేసి మాకు టైం స్కేల్ వచ్చేలాగా చూడండి లేదంటే సమ్మె మాత్రం కచ్చితంగా విరమించేది లేదు. జేఏసీ అధ్యక్షులు ఏం పాపారావు బి మధు తదితరులు నాగేశ్వరరావు బ్రహ్మచారి గోపాల్, లక్ష్మి, మమత పాల్గొన్నారు.

## రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**మంచాల వెలుతురు సెప్టెంబర్14:** మంచాల మండలం లింగంపల్లి గ్రామపరిధిలోని మనోహరాబాద్ లో మాతృదేవోబవ ఏలైట్ ఫార్మ్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాల్గొన్న టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి నవీన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రావ్ మాగా పోటీల రెఫరీలను అభినందించిన సౌమ్య మిశ్రా ఐపీఎస్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025లో భాగంగా క్రావ్ మాగా విభాగం పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ విభాగంలో నేషనల్ పోలీస్ అకాడమీ నుండి రెఫరీలుగా వ్యవహరించిన అబ్దుల్ సమద్, అబ్బయ్‌లను తెలంగాణ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ "క్రీడా పోటీల విజయవంతమైన నిర్వహణకు న్యాయమైన తీర్పులు అత్యంత ప్రధానమైనవి. ఈ క్రావ్ మాగా విభాగంలో అబ్దుల్ సమద్, అబ్బయ్ లాంటి అనుభవజ్ఞులు రెఫరీలుగా వ్యవహరించడం వల్ల పోటీలు మరింత ప్రతిష్టాత్మకంగా, న్యాయపూర్వకంగా జరిగాయని అన్నారు. క్రీడాకారుల ప్రతిభను సరైన రీతిలో వెలికి తీయడంలో, వారికి ప్రోత్సాహాన్ని అందించడంలో వారి పాత్ర అమూల్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ ఐజీ ఎన్. మురళి బాబు, డీఐజీ డా. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


## పీడిత ప్రజల విముక్తి కోసం కడదాక పోరాడి అసువులు బాసిన అమరుడు కామ్రేడ్ మోడం బాలకృష్ణ బౌతికకయానీకి నివాళులర్పించిన బిసి ఉద్యమ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** నమ్మిన సిద్ధాంతం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం కడదాక పోరాడి అసువులు బాసిన అమరుడు,గరియబాద్ ఎన్కౌంటర్ లో మరణించిన కామ్రేడ్ మోడం బాలకృష్ణ బౌతికకాయన్నీ హైదరాబాద్ లోని చాధర్ ఘాట్ లోని వారి నివాసంలో ఘనంగా నివాళులర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. దేశంలో ఉంటున్న దేశ పౌరులైన మావోయిస్టులను కగార్ పేరుతో మన చంపడం కేంద్ర ప్రభుత్వానికి సరి కాదన్నారు.నక్సల్స్ చర్చలకు సిద్ధమని అడుగుతున్నా చర్చలకు పిలవకుండా ఆపరేషన్ కగార్ పేరుతో వారిని నిర్మూలించడమే లక్ష్యంగా మోడీ అమిత్ షా పెట్టుకున్నారని అన్నారుద

## శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సంతోష్ నగర్ బ్రాంచ్ వారి ఉచిత కంటి పరీక్ష శిబిరం

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 14**



కోమ్మాయిగూడెం గ్రామంలో శ్రీనేత్రాలయ కంటి ఆసుపత్రి సంతోష్ నగర్ బ్రాంచ్ వారి సౌజన్యంతో కృష్ణ గౌడ్ మరియు గ్రామ పెద్దల సహాయ సహకారాలతో కొమ్మాయి గూడం గ్రామం కమ్యూనిటీ హాల్ లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు సలహా మేరకు ఎవరికైనా కంటి అద్దాలు అవసరం అనుకుంటే గోపగోని కృష్ణ గౌడ్ వారి తల్లితండ్రుల పేరు మీద అద్దాలు అందిస్తానని చెప్పాడు.

## జైన్ మిలీనియల్స్ ప్రీమియర్ లీగ్ హైదరాబాద్ 2025 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:** ఆదివారం రోజున జైన్ మిలీనియల్స్ ప్రీమియర్ లీగ్ హైదరాబాద్ 2025 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ని పిలవడం జరిగింది, ఈ యొక్క టోర్నమెంట్ నీ టాస్క్ వేసి కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





ప్రారంబించడం జరిగింది, యొక్క క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఆకాష్ రమావత్ శ్రేయ రామవత్ మరియు దినేష్ జెన్ సంగీత జైన్ మరియు కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ రామన్ గౌడ్, జా కి హుస్సేన్, సుజాత, సాయి మరియు ప్రియరాజస్వాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



గొప్ప సామాజిక సంస్కర్త రాజా నీతజ్ఞుడు బౌబాషవేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా పెద్దలు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ మంత్రివర్యులు గారులతో కలిసి నివాళులర్పించడం జరిగింది,

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

# భగవద్గీత బతుకు గీత

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 14:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నక్క వెంకటరమణ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ మరియు గీతా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ద్వారకమై నగర్ వనస్థలిపురంశ్రీ త్రయోదశి దేవాలయంలో భగవద్గీత సంపూర్ణ పారాయణం జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి అంగరంగ వైభవంగా జరిగింది ఈ జన్మాష్టమి సందర్భంగా గీత శిరోమణి శ్రీ తాడూరి విశ్వేశ్వర్ గారు చే సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆర్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కృష్ణ తత్వాన్ని అలవర్చుకోవాలని





ఉండాలి ప్రతి ఒక్కరు చదవాలి భగవద్గీత అనేది జీవన గీత గీత చదువు రాత మార్చుకో అన్నారు. స్వయాన శ్రీకృష్ణుడే అర్జునుడికి ఉపదేశించిన సారాంశం 18 అధ్యాయాలు 700 శ్లోకాల్లో ఉన్నది ప్రతి ఒక్కరం మనం దాన్ని భగవద్గీత చదివి అన్వయించుకొని మన కష్టాలు మన సుఖాలను చూసుకోవాలని బడేసాబ్ అన్నారు. మనం మట్టి మీద పడితే జననం

పెద్దలతో పాటు పిల్లలు కూడా భగవద్గీత పారాయణ చేయాలని , ఈ కార్యక్రమాన్ని నక్క శ్రీనివాస్ , పి పడేసాబ్ చేయడం చాలా ఆనందనీయం, ఇలాంటి కార్యక్రమాలు వాళ్ళు ఇద్దరు కలిసి ఎన్నో చేయాలని వారు నిర్వాహకులను అభినందించారు. గంటా మనోహర్ రెడ్డి, పాలడుగు సరోజినీ దేవి, డాక్టర్ రాధాకృష్ణ, అర్ధ చంద్రప్రకాష్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు నక్క శ్రీనివాస్ యాదవ్ పి బడే సాబ్ మాట్లాడుతూ భగవద్గీత మనమందరం చదవాలి ప్రతి ఇంట్లో

మట్టి మన మీద పడితే మరణం కాబట్టి పంచభూతాలతో ఏర్పాటైన ఈ మానవ శరీరాన్ని ఎప్పుడు నిరంతరం మనం శ్రీకృష్ణుని ఆధ్యాత్మికమైన చింతనలో ఉండి మన ఆలోచనలుభగవంతుని మీదనే ఉండాలని ఆయన కోరారు డబ్బా పాలు తాగి డబ్బు డబ్బు అనుకుంటూ సమాజాన్ని దోచుకుంటూ సమాజంలో విలువలు లేకుండా పోతున్నాయి కాబట్టి మనమందరం భగవద్గీత యొక్క సారాంశాన్ని నేర్చుకొని మన పిల్లల్నికి రాబోయే భవిష్యత్తులో అందరినీ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఆయన కోరారు.

నక్క శ్రీనివాస్ గారు మాట్లాడుతూ శ్రీకృష్ణుని యొక్క జన్మాష్టమి సందర్భంగా శ్రీత్రయోదశి దేవాలయంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం ఏర్పాటు చేయడం చాలా సంతోషం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలి దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని నక్క శ్రీనివాస్ గారు వెల్లడించారు . భగవద్గీత అనేది మత గ్రంథం కాదు ఇది జీవన గ్రంథం ప్రతి ఒక్కరు చదవాలి ప్రతి ఇంట్లో ఉండాలని ఉద్దేశంతో గీతా ఫౌండేషన్ ఏర్పాటు చేశాము ఇది ప్రతి నెల రెండవ ఆదివారం సంపూర్ణ భగవద్గీత పారాయణం ఉంటుందని ఈ కార్యక్రమానికి అందరూ వచ్చి విజయవంతం చేయాలని కార్యక్రమానికి పెద్ద ఎత్తున భగవత్ భక్తులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మీ సహాయ సహకారాలతోని ఈ గీత పారాయణం ఉంటుందని గీత పట్టుకో రాత మార్చుకో అనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం పెట్టాం కాబట్టి ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి ఆచరించాలి ప్రతిలో ప్రతి ఇంట్లో ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం కాబట్టి మనమందరం గీతా చదవాలి గీత నేర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతననిఆచరించాలని ఉద్దేశంతోనే ఆ దేవదేవుడైన ఆ శ్రీకృష్ణుని నామస్మరణలో అందరం ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జగదీష్,రామకృష్ణ చంద్రమౌళి వీరన్న యాదవ్,శ్రీనివాస్ యాదవ్ సరళ రెడ్డి, హిమబిందు తదితరులు పాల్గొని సంపూర్ణ భగవద్గీత పారాయణాయని విజయవంతం చేశారు.

# కల్లు గీత వృత్తి లో ఉపాధి ఆధునీకరణకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 14** కల్లుగీత కార్మిక సంఘం రామన్నపేట మండల 3 వ.మహాసభకు ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ,రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5 లక్షల కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 5 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తరతరాల నుండి కల్లుగీత వృత్తి చేస్తూ ప్రభుత్వానికి వేలాది కోట్ల పన్నులు చెల్లించారు. కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అతి ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలేకుండా ప్రమాదాలు నివారించుటకై సేఫ్టీ కిట్లు అందించాలని. స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన రోజు రోజుకి వృత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం లిక్కర్, బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికుల వృత్తిని, ఉపాధిని



దెబ్బతీస్తుందని అన్నారు. ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం యాదాద్రి భువనగిరి జిల్లా నందనం నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించి యువతి, యువకులకు, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని కల్లుగీత వృత్తిచేస్తున్నప్రతి ఒక్కరికి మోటార్ బైక్ లు ఇవ్వాలని, కల్లుగీత వృత్తిదారులకు గీతన్న బంధు పేరుతో 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఐదు వేలకు, పెంచాలని మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, అర్హులైన వారందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాని బోల్ల గాని జయరాములు మాట్లాడుతూ సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియోను తక్షణమే విడుదల చేయాలని , కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈమహాసభలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు జిల్లా నాయకులు ఎర్ర రవీందర్ కు నురు మల్లేశం ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి మండల నాయకులు మునుకుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ తూర్పునూరు శ్రీనివాస్, బైరు రామకృష్ణ, ఆకిటి శ్రీను, పబ్బతి జాంగిర్, గంగదేవి అంజయ్య, పబ్బతి అంజనేయులు, కొమ్మగోని అశోక్ గౌడ్, పలసం కనకయ్య, ఎర్ర కాటమయ్య, తాటిపాముల నవీన్, అంతటి దశరథ, లగ్గొని యాదయ్య, ఎర్ర వెంకటేశం, బైరు శంకరయ్య, పందుల శ్రీను, తాటిపాముల లింగయ్య, గంగాదేవి జమ్మయ్య, గంగాదేవి అంజయ్య, గంగాపురం కాటమయ్య, బొడిగె ఆంజనేయులు, గుండాల యాదయ్య, తాళ్లపల్లి దుర్గయ్య, కంభంపాటి శ్రీకాంత్, కప్పల రాజయ్య, కొన్ని అశోకు, పలసం కిష్టయ్య, కొన్ని అంజయ్య, గడ్డమీది సత్తయ్య, నాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం అంతర్గత భద్రత దృష్టి సారించాలి!

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 14**

భారతదేశ ఆర్థిక అభివృద్ధి స్వయం సమృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధి చెందుతున్న వ్యవస్థ నుండి అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందిందని కొత్త స్టాటప్పులు సరికొత్త ఆలోచనలు ఆవిష్కరణలతో ముందుకెళున్న మాట వాస్తవం. యువతకు ఉపాధి కల్పిస్తూ బహుళ జాతి సంస్థలను ప్రోత్సహిస్తూ సాంకేతిక పెట్టుబడుల సమీకరణలను సమకూర్చుకుంటూ ఎదుర్కొంటూ ముందుకెళ్తుంది. కానీ పక్క దేశాలలో జరుగుతున్న ముఖ్యంగా శ్రీలంక,బంగ్లాదేశ్, పాకిస్తాన్, నిన్న మొన్న జరిగిన నేపాల్ ఉదంతాం చూస్తే ఒక క్రమబద్ధమైనటువంటి విధి విధానాలు రూపొందించకుండా ఇతర దేశాల, రోహింగలు అక్రమ చొరబాటు దారులను నిరోధించకుంటే ఆ దేశాలకు పట్టిన గతి మనకు పట్టే అవకాశం ఉంటుంది. విపరీతమైన అవినీతి, నిరుద్యోగ పరిస్థితులు,దేశం అంతర్గత భద్రత దృష్టి సారించాలి. భారతదేశ ఆర్థిక అభివృద్ధి స్వయం సమృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అభివృద్ధి చెందుతున్న వ్యవస్థనుండి అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందిందని కొత్త స్టాటప్పులు సరికొత్త ఆలోచనలు ఆవిష్కరణలతో ముందుకెళున్న మాట వాస్తవం. యువతకు ఉపాధి కల్పిస్తూ బహుళ జాతి సంస్థలను ప్రోత్సహిస్తూ సాంకేతిక పెట్టుబడుల సమీకరణలను సమకూర్చుకుంటూ ఎదుర్కొంటూ ముందుకెళ్తుంది. కానీ పక్క దేశాలలో జరుగుతున్న ముఖ్యంగా శ్రీలంక,బంగ్లాదేశ్, పాకిస్తాన్, నిన్న మొన్న జరిగిన నేపాల్ ఉదంతాం చూస్తే ఒక క్రమబద్ధమైనటువంటి విధి విధానాలు రూపొందించకుండా ఇతర దేశాల, రోహింగలు అక్రమ చొరబాటు దారులను నిరోధించకుంటే ఆ దేశాలకు పట్టిన గతి మనకు పట్టే అవకాశం ఉంటుంది. విపరీతమైన అవినీతి, నిరుద్యోగ పరిస్థితులు, దీనికి కారణం. ముఖ్యంగా నిరసనలు యువతరం నుంచి నిరుద్యోగం అవినీతి బంధుప్రీతి వంటి అంశాలపై జరగడం సర్వసాధారణం కానీ ఈ నిరసనలకు ఇతర అంశాలకు అవినాభావ సంబంధం ఉంటుంది. ముఖ్యంగా మన భారత దేశంలో కనిపించే స్థితి కూడా వీటికి భిన్నమైనది. ముఖ్య రాజకీయ నాయకులందరూ మంత్రులతో సహా ప్రజల ఆగ్రహానికి గురై దిక్కుతోచని స్థితిలో ఆర్మీ ని సంప్రదించి తలదాచుకునే పరిస్థితి ఈ దేశాల్లో జరిగిన నిరసనల్లో మనకు అవగాహతమైనది. ఇలాంటి సందర్భంలో అక్కడ ఉన్న సామాన్య ప్రజలు ఇతర దేశాల ప్రజలు వారికి నచ్చిన ప్రదేశాలలో పురుగున ఉన్న దేశాలకు వలస వెళ్లారు. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది. ఈ దేశాల్లో జరిగిన నిరసనలు అల్లర్లలో అగ్రదేశాల స్లీపర్ సెల్స్ మరియు కుట్రలు ఉన్నాయనేది. జగమెరిగిన సత్యం ముఖ్యంగా మన దేశానికి సరిహద్దు రాష్ట్రాలైన అస్సాం బీహార్ బెంగాల్ కాశ్మీర్ రాజస్థాన్ సరిహద్దుల గుండా రోహింగలు ఇతర దేశాల అక్రమ చొబాటుదారులు మన దేశంలోకి విచ్చేసి ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్లు తీసుకోకుండా వలస కూలీలుగా రోజువారి లేబర్గా కొన్ని రోజులు పనులు చేసుకుంటూ అక్రమ పద్ధతులు ఆధార్ కార్డులు మరియు ఓటు హక్కు సంపాదించి లక్షలాదిమంది ఈ దేశానికి పౌరులమని చెప్పుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీరిని నిరోధించకుంటే ఆ దేశాలకు పట్టిన గత మన దేశానికి పట్టి అవకాశం ఉన్నది. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం ఆ దేశాల్లో జరుగుతున్నటువంటి ఈ నిరసనలు అసాంఘిక కార్యక్రమాలను దృష్టిలో తీసుకొని మన దేశాల్లో ఒక క్రమబద్ధమైనటువంటి విధానాన్ని రూపొందించాలి. కంచెలు లేనటువంటి రాష్ట్ర సరిహద్దుల్లో పహారగాస్తు వీటిని రూపుమాపాలి. బీహార్ కిషన్గంజ్ జిల్లాలో 70 శాతం స్థానికులున్న జనాభా ఈరోజు మైనారిటీగా బంగ్లాదేశ్ నుండి మరియు ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగల్ నుండి వీళ్ళు మైనార్టీలు కావడం జరిగింది. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలకు ఈ సమస్య కళ్లకు కనిపించకుండా చాపకింద నీరుల ప్రాకుతుంది. కేంద్ర ప్రభుత్వం మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు త్రివిధ దళాలను సమన్వయం చేసుకుంటూ అక్రమ చొరబాటుదారులు మరియు ఇతర దేశాల నుండి వచ్చేటువంటి వారిని స్క్రుట్నెస్ చేస్తూ ఎప్పటికప్పుడు వ్యవస్థ మీద పట్టు తెచ్చుకోవాలి. లేకుంటే శ్రీలంక బంగ్లాదేశ్ ఇండోనేషియా మరియు నేపాల్ లో జరిగిన నిరసన జ్వాలలు మన దేశంలో జరిగే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా దేశ భద్రత విషయంలో మొన్న జరిగిన ఆపరేషన్ సింధూరం అద్భుతంగా విజయం సాధించింది. కానీ అంతర్గతమైనటు వంటి భద్రత మరియు శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తగా ఉండి ముఖ్యంగా ఇందులో విదేశీ హస్తాలు కూడా ఉంటాయి. దీంతోపాటు ప్రజల కనీస వసతులతో పాటు వారికి విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాలు సరైనటువంటి రాజకీయ రాజకీయ అవకాశాలను కూడా కల్పించడం ద్వారా సుస్థిరమైన పాలన కొనసాగించడానికి వీలుంటుంది.మహారాష్ట్ర లోని కల్యాణ్ లో 7 గురు బంగ్లాదేశ్ చొరబాటు దారులను గుర్తించిన పోలీసులు..

## వాళ్ళలో 6 గురు ఆడోళ్ళు..

### 13 రోజుల క్రితమే వాళ్ళు భారత్ లోకి వచ్చారు.

ఆశ్చర్యకరంగా వాళ్లలోని ఒక ఆడ మనిషి వారం రోజుల్లో ఆధార్ కార్డ్ కూడా సంపాదించింది.దేశం ఎటు పోతుంది.. కావున ఇలాంటి పరిస్థితులను వెంటనే యుద్ధ ప్రాతిపదికన చేపట్టి చొరబాటుదారులను నిల్వంచనుకుంటే ఆయా దేశాలకు పట్టిన గతే మనకు పట్టే అవకాశం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం మరియు బాధ్యతగలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది ఎదురుగా వచ్చే శత్రువును ఎదుర్కొనే శక్తి ఉన్న భారతదేశం అంతర్గతంగా ప్రజలతో మమేకమై నా మన శత్రువులను గుర్తించడం చాలా సున్నితమైన తీవ్రమైన సమస్యగా చెప్పవచ్చు.

విశ్లేషణ కూనూరు శ్రీనివాస్ గౌడ్.



# ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థి మత్యగిరి ఎంపిక.

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 14**



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి మెడబోయిన మత్యగిరి అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. మొదట మండల స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికై, 13న వలిగొండ మండలం పులిగిల్ల లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మత్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు ఎంపికైన మత్యగిరిని, పాఠశాల పిఈటీ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో పాటు ఉపాధ్యాయులు రషీద్,మురళి, మల్లేష్, శ్రీనివాస్, ఆలీం, పూనం, ఉమారాణీ, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, లావణ్య, ఫరియా, వినోద, విజయలక్ష్మి, శ్రావణి, మమత, కరుణ, చైతన్య, మాధవి, శైలజ తదితరులు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

**- 1986- 1987 పదవ తరగతి విద్యార్థులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 14**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1986 – 87 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 39 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ యుగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి సంగతులను జ్ఞాపకం చేసుకుంటూ మాట్లాడుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


# బిజెపి సేవా పక్షం మండల కార్యశాల చౌటుప్పల్




**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 14:**

ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండలంలో సేవా పక్షం కార్యశాల ఏర్పాటు చేయడమైనది. సెప్టెంబర్ 17 భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 సేవాపక్షం కార్లక్రమాలు 17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం గ్రామ గ్రామాన నిర్వహించడం ఈ ముఖ్య ఉదేశం. ఈ కార్యక్రమం మండల కార్యశాల సేవా పక్షం మండల కన్వీనర్ ఉడుగు యాదయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మండల ఇంచార్జి తాటిపాముల శివకృష్ణ గౌడ్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్,దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, చింకని మల్లేశం యాదవ్, పొత్తబతిని బాలరత్నం పర్నే శ్రీనివాసరెడ్డి పులిగిళ్ళ శ్రీనివాసాచారి దిండు భాస్కర్ గౌడ్ పబ్బతి శేఖర్ గౌడ్ యాస అశోక్ రెడ్డి అల్మాస్పేట గౌతమ్ తోకల మహేందర్ రెడ్డి మోరే నాగేష్ బత్తుల మహేష్ , దెండే అడవయ్యా,బోరంగడ్డ నరేందర్ రెడ్డి మెలిగే వెంకటేశం మందుల బీరప్ప గుర్రం రవీందర్ కంచర్ల వెంకట్ రెడ్డి కనకా చారి తదితరులు పాల్గొన్నారు

# మేధా స్కూల్ విద్యార్థులకు విద్యా సంవత్సరం నష్ట పోకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 14:**

హైద్రాబాద్ నగరంలోని సికింద్రాబాద్ పరిధిలో గల ఓల్డ్ బోయిన్ పల్లి మేధా స్కూల్ లో మత్తు పదార్థాలు అధికారులు గుర్తించి శనివారం పాఠశాలపై దాడి చేసి కల్తీ కల్లు తయారీలో వినియోగించే ఆల్ఫ్రోజోలంను పాఠశాలల్లో తయారు చేస్తున్నారని గుర్తించి పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేశారని ప్రస్తుతం అందులో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం నష్ట పోకుండా అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విద్యా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

# దేవాలయ నిర్మాణానికి దాతలు విరాళాలు

**-విరాళాలు అందజేసిన వారికి దేవాలయ ం కమిటీ సభ్యులు ఘన సత్కారం...**

**వెలుతురు, చారకొండ సెప్టెంబర్ 14 :**

జేపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్ల మ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి ఆదివారం పలువురు నుంచి భారీ విరాళాలు అందజేశా రు. జేపల్లి గ్రామవాసులు ఇటిక్యాల కొండల్ రెడ్డి ప్రభావతమ్మ రూ.5 016, మల్లేపాకుల సాంబ శివుడు (లైన్ మెన్) రూ.5016 అందజేశా రు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయం వద్ద ధ్వజస్తంభం నిర్మా ణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విరాళాలు అందజేసిన వారికి దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, ప్రత్యేక అ భినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో దేవాలయ కమిటీ సభ్య లు విద్యుత్ శాఖ లైన్ మెన్ శ్రీనివా సులు, కిరాణం షాపు వెంకటయ్య, పెద్దశేఖర్, మాజీ వార్డు సభ్యులు మల్లెపాకుల శేఖర్, రమేష్, పరశు రాం, మధు, ప్రశాంత్, నరేందర్, మ ల్లెపాకుల శివ, గ్రామస్తులు, యువ కులు తదితరులు ఉన్నారు.





# పలివెల గడ్డ పోరాటాల గడ్డ

## సాయుధ పోరాట అమరులకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 14:**

నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పలివెల గ్రామం నుండి పోరాటాలు చేసిన గడ్డ పలివెల పోరాటాల గడ్డ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెళికంట సత్యం అన్నారు. 77 వ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పలివెల, కొరటికల్ గ్రామంలో సాయుధ పోరాట యోధులు కొండవీటి గురునాథరెడ్డి కొండవీటి బచ్చిరెడ్డి కొండవీటి జగన్మోహన్ రెడ్డి విగ్రహాలకు మిరియాల లింగయ్య . నువ్వ ఓటి అంజయ్య అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జెండాను ఆవిష్కరించి. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాయుధ పోరాటంలో పాశం పుల్లారెడ్డికి వ్యతిరేకంగా పలివెల గ్రామం నుండి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన కొండవీటి కుటుంబం పోరాటాలు చేసి నిజాం సర్కార్ నుండి పేద ప్రజలకు విముక్తి కలిగించారన్నారు. సాయుధ పోరాటం ద్వారానే నిజామును లొంగదీశారన్నారు.సాయుధ పోరాటంలో పలివల గ్రామం నుండి బచ్చిరెడ్డి గుర్నాథ్ రెడ్డి గోస్కొండ పెద్దులు మరో 30 మంది పోరాట యోధులు నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. భూస్వాముల దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ దొడ్డ కొమరయ్య అలాంటి ఎందరో యోధులు ధరలకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో నిరుపేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టులు అని అన్నారు.భారత ప్రభుత్వానికి లొంగిపోయిన నిజాం నవాబును భారత ప్రభుత్వం గౌరవించడం ఏంటని ప్రశ్నించారు. నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేయకపోతే హైదరాబాద్ మరో పాకిస్తాన్ల మారేది అని తెలిపారు. సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సాయుధ పోరాటానికి బిజెపికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాటాలు



నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అమరవీరుడు కొండవీటి గురునాథరెడ్డి కొండవీటి బచ్చిరెడ్డి కొండవీటి జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు కొండవీటి సునీల్ రెడ్డి, కొండవీటి రవీందర్ రెడ్డి, కొండవీటి సురేందర్ రెడ్డి, కొండవీటి శేఖర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, బోలుగురి నరసింహ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, మందుల పాండు ఉప్పునుతుల రమేష్,మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మాజీ ఎంపీపీ మాధగోని సాయిలు, ఆనగంటి నరసింహ తిరుమల యాదయ్య ఈదులకంటి కైలాష్, గుబ్బ వెంకన్న, ఎండి జానీ,వరికుప్పల వెంకన్న, మాధగోని సత్తమ్మ, గోసుకొండ మల్లేష్, మాధగోని మల్లేష్ మాధగోని లింగయ్య, కట్కూరి లింగస్వామి, చాపల విప్లవ్, బొలుగురి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు....



# తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**- రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె. వెంకటనరసయ్య**

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 14:**



తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిం చారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశిడి వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతను గతంలో చౌటుప్పల్ సర్వేలు గురుకుల విద్యాలయాల్లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యక్షుడిగా డి. సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కే. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శిగా కె. రమాదేవి, కోశాధికారిగా వీ. తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎస్ వెంకటాచార్యులు, ఆర్. ఉపేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కే. రవిచందర్, తీరందాసు శ్యాంసుందర్ ఎన్నికైనట్టు ప్రకటించారు.

# టిఆర్ఎస్ నుంచి సిపిఐ లో చేరిక



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 14:**

మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన దండు యాదయ్య తోపాటు మరి కొంతమంది ఆదివారం ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమక్షంలో సిపిఐ లో చేరారు ఆయనకు ఎమ్మెల్సీ నెల్లికంటి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొరటికల్లు గ్రామ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాల్లో భాగస్వాములు కావాలని సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం బొలుగురి నరసింహ తీర్పారి వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి మండల కార్యవర్గ సభ్యులు మందుల పాండు మునుగోటి దయాకర్ శాఖ కార్యదర్శి తిరుమలా యాదయ్య మాల్గ యాదయ్య తదితరులు పాల్గొన్నారు